# ప్రతిపక్షాలతో అయ్యేదేం లేదు



పాలాస కాంగ్రెస్ నాయకులను బీఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే సంజయ్ కుమార్

- **వాళ్లు చెప్పేవన్నీ అబద్ధాలే**
- **బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి, సంక్షేమం**
- **ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్**

జగిత్యాల రూరల్, అక్టోబర్ 22: 'వచ్చే ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలని, ప్రతిపక్షాలు ఆగమైతున్నాయి. నోటికి ఏదొస్తే అది మాట్లాడుతున్నాయి. వాళ్లు చెప్పేవన్నీ అబద్ధాలే. వాళ్లతో అయ్యేది లేదు. పోయేది లేదని' జగిత్యాల బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ఎద్దేవా చేశారు. జగిత్యాల రూరల్ మండలం పొలాసకు చెందిన 50 మంది కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ గ్రామశాఖ ఆధ్వర్యంలో ఆదివారం పార్టీలో చేరగా, వారికి సంజయ్‌కుమార్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మాట్లాడారు. రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేసి, దేశంలోనే అగ్రస్థానంలో నిలిపిన ఘనత సీఎం కేసీఆర్‌దేనని కొనియాడారు. దేశంలోనే అత్యధిక గురుకులాలు ఉన్న రాష్ట్రం తెలంగాణ ఒక్కటేనని, మన గొల్లపల్లి రోడ్డులో ఎస్సీ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేసుకున్నామని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నదని, పథకాలకు ఆకర్శితులయ్యే వివిధ పార్టీల నాయకులు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని చెప్పారు. పార్టీలోకి వచ్చిన వారు కొత్తపాత అనే తేడా లేకుండా అందరూ కలిసి కట్టుగా ఉండి పార్టీ అధికారంలో కి వచ్చేలా కృషి చేయాలని సూచించారు. ఇక్కడ ఎంపీపీ రాజేంద్రప్రసాద్, మండలాధ్యక్షుడు బాల ముకుందం, గ్రామశాఖ అధ్యక్షులు రామ్‌శంకర్, మాజీ సర్పంచ్ నరేష్, ఏఎంసీ డైరెక్టర్ జైరాం సురేష్, ప్యాక్స్ డైరెక్టర్ పోచమల్లయ్య, నాయకులు రెంటం సత్యనారాయణ పాల్గొన్నారు.

# 'చల్మెడ'ను గెలిపించుకుంటాం



బీఆర్ఎస్‌నే గెలిపిస్తామంటూ వేములవాడ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ సమక్షంలో తీర్మానం చేస్తున్న విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు

- **కేసీఆర్‌ను హ్యాట్రిక్ సీఎం చేస్తాం**
- **చింతకుంట విశ్వబ్రాహ్మణ సంఘం ఏకగ్రీవ తీర్మానం**
- **పలు గ్రామాల 100 మంది బీజేపీ, కాంగ్రెస్ కార్యకర్తల మద్దతు**
- **బీఆర్ఎస్‌లో చేరిక**

కథలాపూర్, అక్టోబర్ 22: వేములవాడ బీఆర్ఎస్ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనర్సింహారావు బలం పెరుగుతున్నది. ఊరూరా పలు సంఘాల మద్దతు లభిస్తున్నది. ఆదివారం కథలాపూర్ మండలం చింతకుంటకు చెందిన విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్‌లోక బాపురెడ్డి ఆధ్వర్యంలో వేములవాడలో చల్మెడకు మద్దతు పలికారు. 'కారు గుర్తుకే ఓటు వేస్తాం.. చల్మెడను భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని' ఏకగ్రీవ తీర్మానం చేశారు. అలాగే కథలాపూర్ మండలం దూలూర్, తక్కళ్లపెల్లి, బొమ్మెన, గ్రామాలకు చెందిన బీజేపీ, కాంగ్రెస్ నాయకులు 100 మంది బీఆర్ఎస్‌లో చేరగా, వారికి చల్మెడ లక్ష్మీనర్సింహారావు కండువాలు కప్పి ఆహ్వానించారు. చల్మెడను భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని ముక్తకంఠంతో ప్రకటించారు. అనంతరం మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి మాట్లాడారు. కేసీఆర్ మూడోసారి సీఎం కావాలని, అప్పుడు రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. కష్టపడి సాధించుకున్న తెలంగాణను దొంగల పాలు చేయవద్దని, ఆలోచించి కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ అభ్యర్థి చల్మెడను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జడ్పీటీసీ నాగం భూమయ్య, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గడీల గంగప్రసాద్, ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు బొడ్డు బాలు, నాయకులు గుండారపు గంగాధర్, సోమ దేవేందర్‌రెడ్డి, గంగం గంగారెడ్డి, అందె స్వాగత్‌చారీ, చెక్కపెల్లి రాజ్‌కుమార్, నల్ల గంగాధర్, అరుణ్, ఈశ్వర్ ఉన్నారు.

# మంత్రి ఈశ్వర్‌పై అభిమానం



ధర్మపురి నృసింహుడి ఆలయంలో ముడుపు కడుతున్న నారాయణ

- **ధర్మపురి నర్సన్న క్షేత్రానికి దొంతాపూర్ నాయకుడి పాదయాత్ర**
- **భారీ మెజార్టీతో గెలవాలని ముడుపు**

ధర్మపురి, అక్టోబర్22: మంత్రి కొప్పుల ఈశ్వర్ భారీ మెజార్టీతో గెలవాలని కాంక్షిస్తూ దొంతాపూర్‌కు చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, ఏఎంసీ డైరెక్టర్ ర్యాగల నారాయణ ధర్మపురి నృసింహ క్షేత్రానికి ఆదివారం పాదయాత్ర చేశారు. గ్రామంలో నుండి ధర్మపురికి 15కిలోమీటర్లు నడిచి స్వామివారికి ముడుపు కట్టారు. మార్గమధ్యలో జైన గ్రామంలోని ప్రసన్నాంజనేయస్వామి ఆలయంలోనూ ముడుపు కట్టారు. బీఆర్ఎస్ పాలనలో మంత్రి ఈశ్వర్ ప్రత్యేక చొరవ వల్ల ధర్మపురి నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చెందిందని, మరింత అభివృద్ధి చెందాలంటే మరో ఐదేళ్లు ఆయన సేవలు అవసరమని, అందుకే ముడుపు కట్టినట్లు నారాయణ తెలిపారు. పాదయాత్రలో దొంతాపూర్ సర్పంచ్ కొండపెల్లి రామ్‌చందర్‌రావ్, జైన పీఏసీఎస్ చైర్మన్ సొల్ల నరేశ్, సీనియర్ నాయకులు కొండపెల్లి కిషోర్ రావ్, ఆరెపెల్లి ఎంపీటీసీ కుంబాల రమేశ్, దొంతాపూర్ మాజీ సర్పంచులు గణపతి, బుచ్చన్న, మోహన్, జైన సర్పంచ్ కుడిక్యాల మహేశ్, రాజారం మాజీ సర్పంచ్ బుచ్చన్న, జైన బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు రమేశ్, ఏఎంసీ డైరెక్టర్ గాజుల సత్తయ్య, యూత్ నాయకులు దుర్గం రవీందర్‌నేత తదితరులున్నారు. అలాగే మంత్రి ఈశ్వర్ కూతురు నందిని ధమ్మన్నపేట వద్ద పాదయాత్రలో కలిసి ధర్మపురి దాకా పాదయాత్రగా వచ్చింది. తన తండ్రి కొప్పుల ఈశ్వర్ పై ఇంతటి అభిమానం చూపుతున్న ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు.

